తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## బోద వ్యాధి నివారణపై అవగాహన

**తిరుమలగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త** ఈనెల 20 నుండి 22 వరకు నిర్వహించే జాతీయ సామూహిక బోదవ్యాధి నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని డా.ప్రశాంత్‌బాబు చెప్పారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేం ద్రంలోఆశా వర్కర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లకు, సిబ్బందికి బోద వ్యాధి నివారణ కోసం మాత్రల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు డిఇసి, ఆల్బండజోల్ 400 గ్రాముల మాత్రలు పంపిణీ చేయాలని చెప్పారు. గర్భిణీలు, రెండు సంవత్సరాలలోపు పిల్లలు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి ఈ మాత్రలు పంపిణీ చేయకూడదన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వాలంటీర్లు ప్రతి 100 ఇండ్లకు ఒక టీం ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలని చెపా ్పరు. ప్రజలు సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార ్యక్రమం లో సిహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, ఆరోగ ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిదారులతో మమేకమై దూదిమెట్ల విస్తృత ప్రచారం



**చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ రాష్ట్ర షిప్, గోట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా॥దూడిమెట్ల బాలరాజు యాదవ్ మండలంలోని మందోళ్లగూడెంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా పెంపకం దారులతో మమేకై వారి మందలు, ఇండ్ల వద్దకు వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంపకం దారుల సంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార ్యక్రమంలో జిల్లా గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు అయోద్య, శ్రీకాంత్, స్వామి తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### – జిల్లా విదా ్యధికారి అశోక్

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విదా ్యధికారి కె.అశోక్ పేర్కొన్నారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని శాంతినగర్ మండలంలోని కల్లూరు పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా ప్రత్యేక నిధులు కేటాయిసు ్తందన్నారు. కరోనా కాలంలో విద్య నష్టపోయిన పాఠశాల విద్యార్థు లలో సామర్థ్యం పెంపొందించే విధంగా ఈనెల 31 వరకు నిర్వహించే తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు ప్రతి సబ ్జక్ట్‌పై అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నా రు. పాఠశాలను ప్రతి నిత్యం పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటూ ప్రతి విద్యార్థిపై వ్య క్తి గత శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సయ్య, శాంతినగర్ పాఠశాల ఉపాధ్యాయురాలు కె.అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**భువనగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** ఈ నెల 21న ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో జరిగే ఏఐటియుసి యాదాద్రి భువనగిరి జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలో ఏఐటియుసి జిల్లా 2వ మహాసభలకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఏఐటియుసి ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు నిరంతరం కార్మికుల సమస్యల పట్ల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. కార్మికులకు అనేక కార్మిక చట్టాలు సాధించిన ఘనత ఏఐటియుసికే దక్కుతుందన్నారు. ఈ సహాసభకు ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విఎస్ బోస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, ఏఐటియుసి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెల్దాస్ నర్సింహ, సామల శోభన్‌బాబు, నాయకులు సామల బాస్కర్, ముదిగొండ బసవయ్య, జహంగీర్, సంతోష్ చారి, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## డిస్క్ బేంచీల బహుకరణ



**భువనగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని వీరవెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు పద్మశ్రీ పద్మ భూషణ్ డాక్టర్ ఎ.వి.రామారావు మాజి ఐఐసిటి డైరెక్టర్ 1,50,000 విలువగల 36 డిస్క్ బేంచీలను బహుకరించినట్లు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అన్ని సౌకర్యాలతో విద్యని అభ్యసించి భవిష్యత్‌లో తమ సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తంగిలపల్లి కల్పన శ్రీనివాస్‌చారి, ఎంపిటిసి కంచి లలిత మల్లయ్య, పాఠశాల స్థలదాత తంగడపల్లి శ్రీనివాసచారి, ఎస్ఎంసి చైర్మన్ ఆర్ భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు కె.నాగేశ్వరా చారి, మాజి సర్పంచ్ రేగు వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివక్షతోనే అంబేద్కర్ ఫోటో కరెన్సీపై ముద్రించడంలేదు



**భువనగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వివక్షతోనే అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదని భువనగిరి పరపతి సంఘం ఉపాధ్యక్షులు కేతావత్ మహేందర్ నాయక్ ఆరోపించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహంకు జ్ఞానమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో మద్రించకపో విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, జిల్లా అద్యక్షులు బట్టు రాంచంద్రయ్య, జిల్లా ఎస్సిఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు బర్రె సుదర్శన్, కంచనపల్లి నర్సింగ్‌రావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిర్యాల శ్రీనివాస్, సాదన సమితి జిల్లా నాయకులు భానోతు భాస్కర్ నాయక్, రావుల రాజు, బండారు శివ శంకర్, దండు నరేష్, ధరణికోట నర్సింహ, మచ్చ ఉపేందర్, జాగిల్లపురం అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలి



**మేళ్ళచెరువు అక్టోబర్ 18 ప్రభాతవార్త** మండల కేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన మండల స్థాయి సిఐటియు సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పొలిశెటి ్ట యాదగిరిరావు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలకు కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, కార్మికులకు తీవ్ర స్థాయిలో మోడీ పాలనలో నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అని ్న వృత్తులలో గల కార్మికుల సమస్య లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, ఇసా ్మయి ల్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, దస్తగిరి, భూలక్ష్మి, ఉప్పలమ్మ, శంకర్, సైదులుతో పాటు పెద్ద సంఖ్యలో వివిధ కార్మిక సంఘాలనాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో గ్రామ రెవిన్యూ సహాయకుడు వెంకటేశ్వర్లు మృతి



**చింతలపాలెం అక్టోబర్ 18 ప్రభాతవార్త** మండల పరిధిలోని నెమలిపురి గ్రామ రెవిన్యూ సహాయకులుగా పని చేస్తున్న పిడతల వెంకటేశ్వరు ్ల (40) సోమ వారం రాత్రి 10 గంటల సమయంలో గుండెపోటుతో మరణించారు. ఈ విషాద సంఘటన తహసిల్దార్ కార్యాల యంలో ఉన్న సిబ్బందిని కలిచి వేసింది. తహసిల్దా ్ర సచిన్ చందర్ తివారి పిడతల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాడ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉదో ్యగం కల్పిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్ఐ సైదా, వీఆర్ఏల సిబ్బంది షేక్ సైదా, రఫీ, ఏలి యా, అలీ, వీరబాబు, పుష్పలత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో పరిశోధనాత్మక శక్తి పెరగాలంటే క్షేత్ర పర్యటనలు ప్రాముఖ్యం



**చింతలపాలెం అక్టోబర్ 18 ప్రభాతవార్త** విద్యార్థులలో పరిశీలనాత్మక, పరిశోధనాత్మక శక్తి పెరగాలంటే క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రాముఖ్యమైనవని ఎస్‌బిఐబ్యాంక్ మేనేజర్ రాజు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విదా ్యర్థినీ విద్యార్థులు స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్‌ను సందర్శించారు. ఈ సందర ్శనలో బ్యాంక్ మేనేజర్ విదా ్యర్థులకు క్యాష్ డిపాజిట్ చేసే విధానం, విత్ డ్రా ఫాంలు నింపే విధానం, డిపాజిట్ చెల్లింపులు, చెక్‌లు, డిడిలు ఉపయోగించే విధానం, వివిధ ఖాతాలు మొదలగు వాటి గురించి చాలా క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషయాలను త్వరగా అవగాహన చేసుకోవాలన్నా, ఎక్కువ కాలం గుర్తుంచుకోవాలనా ్న క్షేత్ర స్థాయి పర్యటనల వల్లనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్లపై దాడులపై ఖండన



**భువనగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సుశృత గ్రామీన వైద్యుల యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్యగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో యాదాద్రి భువనగిరి జిల్లా సుశృత గ్రామీణ వైద్యుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తలేమని కేవలం ఫస్ట్ ఎయిడ్స్ మాత్రమే చేస్తున్నామని కావాలని తమపై ప్రభుత్వం, ఐఎంఏ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు కూడా తమపై దాడులు చేయించడం సమంజసం కాదని, గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా పిఎంపి, ఆర్ఎంపిలకు ప్రభుత్వం పారామెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం తరపున ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 428 జిఓ ఇచ్చినప్పటి నుండి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వకపోవడం వల్ల తమకు చాలా నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు హనుమంతరావు, వ్యవస్థాపక అధ్యక్షులు బిఎస్ఎన్ చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శంకర్, రాష్ట్ర మాజి కార్యవర్గ సభ్యులు మురళి, వెంకటేశ్ గౌడ్, సంధ్యారాణి, నర్సింహ, సుధాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న జడ్జి భారతీదేవి



**భువనగిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణంలో విలసిల్లిన రేణుక ఎల్లమ్మను మంగళవారం యాదాద్రి భువనగిరి జడ్జి భారతీదేవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జనాబా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ తోటకూరి వెంకటేష్ యాదవ్ స్వాగతం పలికి దర్శనం చేయించి సత్కరించారు.

## నిరుపేద విద్యార్థినికి ఆపన్నహస్తం



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో స్థానిక నిరుపేద కుటుంబానికి చెందిన గందె రామకృష్ణ కుమారె ్త అర్చన బి.టెక్ విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు అందజేశారు. బి.టెక్ 4 సంవత్సరాల విద్య కోసం రాచకొండ రామ్మోహన్‌రావుప్రతి సంవత్సరం రూ.10 వేల చొప్పున గరిణె నాగేశ్వరరావు, రాచకొండ మోహన్‌రావులు రూ.5 వేల చొపు ్పన4 సంవత్సరాలు, రాచకొండ శ్రీనివాసరావు రూ.3 వేలు, రాచకొండ రవి రూ.3 వేలు, వజ్రపు మురళి రూ.3 వేలు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు రూ.2 వేలు, టిఎన్.స్వామి రూ.2 వేలు, గోళ్ల సుధాకర్ రూ.2 వేలు, మాశెట్టి సతీష్ రూ.2 వేలు, ఉప ్పల పుల్లయ్య రూ.2 వేలు విరాళం ఇవ్వగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ రీ జనల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు మురారిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల పు ల్లయ్య, కోశాధికారి పాల్వాయి గోపాలకృష్ణ, మాజీ అధ్యక్షులు ఊట్కూరి నటరాజ్, గోళ్ల సుధాకర్, పొలిశెట్టి వెంకటేశ్వరు ్ల, గజ్జెల కోటేశ్వరరావు, రాచకొండ రవి, నీలా రామ్మూర్తి, వజ్రపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటిలో సీటు సాధించిన శ్రీవాణి పూర్వ విద్యార్థులు



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త** నేరేడుచర్ల శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన పూర్వ విదా ్యర్థులు ఖరగ్‌పూర్ ఐఐటిలో సీట్లు సాధించి నట్లు ఆ పాఠశాల డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి తెలిపారు. సోమవారం విడుదల చేసిన ఐఐటి ఫలితాలలో పాఠ శాలలో 2019-2020 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు భూక్య ప్రకాశ్, ఒగ్గు కార్తికేయలు సీట్లు సాధించినట్లు పేర్కొన్నారు. సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

## బోద వ్యాధి నివారణకు అధిక ప్రాధాన్యత



**మేళ్ళచెరువు అక్టోబర్ 18 ప్రభాతవార్త** స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం జరిగిన మండల స్థాయి ఆరోగ్య సదస్సులో మండల వైద్యాధికా రి డా.ప్రేమ్‌సింగ్ మాట్లాడుతూ బోద వ్యాధి (ఫైలేరియా) నిర్మూలనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అల్బెండజోల్ మాత్రలను బోద వ్యాధి నివారణకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామనా ్నరు. ప్రతి 100 కుటుంబాలకు ఒక ఆరోగ్య సిబ్బందికి బాధ్యతలు అప్పగించామని, సక్రమంగా మాత్రలను పంపిణీ చేయిస్తామని, బోద సమస్య ఉన్న ప్రజలంతా స క్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కృష్ణయ్య, ఉపేందర్, లక్ష్మి, అన్ని గ్రామాల వైద్య సిబ ్బంది, ఆశా కార్యకర్తలు, అం గన్‌వాడీ సిబ్బంది పాల్గొనా ్నరు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**తిరుమలగిరి అక్టోబర్ 18 ప్రభాతవార్త** రా ష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే ఉచిత దుస్తులను మున్సిపాల్టీలోని మాలీపురం ప్రాథమిక పాఠశాలలో మ ంగళవారం ప్రధానోపాధా ్యయులు మారయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని, పిల్లలందరు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని ఆయన అనా ్నరు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల దుస్తులు అందజేస్తుందన్నారు.

## బోద వ్యాధి నివారణకు మందుల పంపిణి



**మోటకొండూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** బోద వ్యాధి నివారణకు మందుల పంపిణి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 20 నుండి 22 వరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిద గ్రామంలోని 24 వేల మందికి 98 మంది వలేంటర్ల చేత బోధ వ్యాధి నివారణకు మందులు పంపిణి చేయనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, దీర్ఘకాళిక వ్యాధి ఉన్నవారికి మినహా రెండు సంవత్సరాల పైబడిన వారికి బోదకాల నివారణ మందులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు, అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవంతి, హెచ్‌ఈఓ ప్రణయ్‌కుమార్, దేవవర, సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్లు, వాలేంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షు,టై,బెల్ట్ పంపిణి



**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దంతూరు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో షు,టై,బెల్ట్‌లను విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దోటి కుమార్ యాదవ్ ఆద్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారు ్థలు కష్టపడి చదివి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోదాసు శ్రీను, వార్డు మెంబర్లు లింగస్వామి, పద్మ, సునిత, లావణ్య, రమేష్, సత్తిరెడ్డి, శంకరయ్య, నర్సింహ, మంగమ్మ, సైదులు, స్వప్న, ప్రధానోపాద్యాయులు రమాదేవి, ఉపాద్యాయులు జయశ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఇంద్రియాల గ్రామ సర్పంచ్ దొడ్డి అలివేలు అన్నారు. మంగళవారం గ్రామంలో చక్క మమతకు రూ.12 వేలు, విశ్వనాథం రూ.15 వేలు, రేవెల్లె రూ.14,500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పేదలు కార్పోరేట్ వైద్యం పొందడానికి సిఎం రిలీఫ్ ఫండ్ సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మొగిలిపాయ యాదగిరి, గరిసె జంగయ్య, పెద్దిరెడ్డి యాదగిరి, ఎదునోజు రాము, గరిసె వెంకటేశ్, ఎర్ర శంకరయ్య, దయాకర్, ముత్యాలు, బాలరాజు, లక్ష్మయ్య, అశోక్, తదిరతులు పాల్గొన్నారు.

## తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** తక్కుల ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం చేకూరేలీ తపాల శాఖ కొత్త ప్రమాధ భీమా పథకాన్ని అమలు చేసిందని భువనగిరి అదనపు సూపరిండెంట్ కె.భూమయ్య అన్నారు. రూ.399 ప్రీమియంతో సంవత్సరం పాటు ప్రమాదం సంబవిస్తే రూ.10 లక్షలు, అనారోగ్యం బారిన పడితే ప్రమాదభీమా, ఆస్పత్రి ఖర్చు చెల్లిసు ్తందన్నారు. ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన భీమా అందిస్తుందన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ శంకర్, బిపిఎం కుమార్, లక్ష్మినర్సయ్య, సత్తిరెడ్డి, యాదయ్య, బాను, యాదగిరి, సీతారాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి ఆలయంలో బహిరంగ వేళం

**వలిగొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని వెంకటాపురంలో గల మత్స్యగిరి లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో సంవత్సర కాలానికి గాను బహిరంగ వేళం నిర్వహించారు. మంగళవారం వాల్‌పోస్టర్లు పద్మజా ప్రింటర్స్ నల్గొండ, ఫ్లెక్సీలు లక్ష్మి డిజిటల్స్ వలిగొండ, తడకల పందిర్లు రవి నల్లగొండ, ఆర్చీలు సాయికిరణ్ వలిగొండ, టికెట్ పుస్తకాలు శారధ గ్రాఫిక్స్ నల్లగొండ, ఎలక్ట్రీకల్ రేడియేషన్ మైక్‌సెట్స్ ఎం.శ్రీను హైదరాబాద్, రోజువారి కూరగాయలు వి.లింగస్వామి వలిగొండ, రోజువారి పాలు, పెరుగు వెంకటాపురం కొత్త రాంచంద్రయ్య, సున్నాలు రంగులు కిషన్ చందుపట్ల అధిక పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వణ అధికారి జయరామయ్య, భువనగిరి డివిజన్ ఇన్‌స్పెక్టర్ సుమతి, స్థానిక సర్పంచ్ కొత్త నర్సింహ, ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాధ మృతునికి నివాళులు అర్పించిన చిరుమర్తి



**వలిగొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన నీల వేణు వృత్తిరిత్యా ట్రాన్స్ఫార్మర్ సప్లైయర్‌గా పనిచేస్తూ రామన్నపేట మండలం, తుమ్మలగూడెం, బోగారం గ్రామాల మధ్యన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ డీకొని అక్కడికక్కడే మృతిచెందారు. ఈ సందర్భంగా నీల వేణు మృతదేహంపై పూల మాలలు వేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శ్రద్దాంజలి గటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కంకల కిష్టయ్య, మైసోల్ల మత్స్యగిరి, కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్, జూకంటి నర్సింహ, కుర్షిద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌లు మంజూరు చేయాలి

**గుండాల, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** అర్హత గలిగిన వారందరికీ పెన్షన్‌లు మంజూరు చేయాలని మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఉప ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలు కెసిఆర్‌కు గురుకు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఇటీవల పెన్షన్ మంజైరు చేస్తున్నట్లు కొంతమంద్రి లబ్దిదారులకు ఉత్తర్వులు ఇచ్చి మరుసటి నెల పెన ్షన్‌లు అందుకోకుండా అనేక మంది లబ్దిదారుల పేర్లు తొలగించి టిఆర్ఎస్ ప్రభుత్వం ఉసురుపోసుకుంటుందన్నారు. ఎవరి పెన్షన్ ఎందుకు నిలిచిపోయిందో, ఎందుకు తొలగిస్తున్నారో అందుకు గల సాంకేతిక కారణాలు సైతం అధికారులు చెప్పలేని స్థితిలో ఉన్నారని అర్హతగలిగిన వారందరికీ పెన్షన్‌లు మంజూరు చేయకపోతే త్వరలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కరపత్రాల ఆవిష్కరణ

**మునగాల, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఈ నెల 21న మండల పరిధిలోని మాధవరంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 8వ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు మంగళవారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలకు మండలం నుండి వ్యవసాయ కార్మికులు, రైతు సంఘం నాయకులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో టిఆర్ఎస్ గడప గడపకు ప్రచారం

**చండూరు రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో మంగళవారం మునుగోడు ఉప ఎన్నిక టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో గడప గడపకు టిఆర్ఎస్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, పంటలకు గిట్టుబాటు ధర వంటి సంక్షేమ పథకాలను గురించి ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి తేలుకుంట్ల చంద్రశేఖర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సంగెపు సువర్ణ, తేలుకుంట్ల రాజకుమారి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, టిఆర్ఎస్ నాయకులు మాతగోని ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కనగల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కనగల్ ఎస్సీ కాలనీకి చెందిన పందుల ఏడుకొండలు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తిప్పర్తి మాజీ జడ్పీటీసి, చంద్రన్ ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యులు పందుల వెంకన్న, మాజీ వార్డు సభ్యులు బుర్రి ఆశీర్వాదం, రాంబాబు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సింగ్ మురళీధర్‌గౌడ్, రాయల్ శ్రవణ్, చిత్రం గోపాల్, బుర్రి రాంబాబు, పందుల రాజా, చిత్రం గోపాల్, బుర్రి రాంబాబు, పందుల రాజా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**చిట్యాల, అక్టోబర్ 18 ప్రభాతవార్త** పంట చేతికి వచ్చే తరుణం ఆసన్నమైనందున తక్షణం ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీటిని ఆలస్యం చేయడం వలన ధాన్యాన్ని మిల్లుల యజమానులు, పత్తిని మధ్య దళారీలు పంటను అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసే ప్రమాదముందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి కేంద్ర ప్రభుత్వం రూ. 1960 నుండి రూ. 2060 వరకు వరికి మద్దతు ధర పెంచిన విధంగా పత్తి క్వింటాకు రూ. 6200 నుండి 8200లకు పెంచాలని, వీటితో పాటు హమాలీ చార్జీకు క్వింటాకు రూ. 45 పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రీలు, కాలిన నర్సింహయాదవ్, కాటం ముత్యాలు యాదవ్, మోటె కృష్ణయ్య యాదవ్, దండిగ అంజయ్యయాదవ్, ఉయ్యాల యాదయ్యగౌడ్, ఎకాలి రమేష్, ఆరూరి చంద్రయ్య, దూదిగామ నర్సింహ, ఉయ్యాల లింగస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఓటర్లు తెరాసకు గుణపాఠం చెప్పాలి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ చేతిలో బందీ అయిందని, మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించి తెరాసకు గుణపాఠం చెప్పాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్ కోరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కోరుతూ ఆమె బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మితో కలిసి మంగళవారం జనగాం, వాయిలపల్లి, చిల్లాపురం, పుట్టపాక గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పేదల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్యం, డబ్బులు పంపిణీ చేసి ప్రలోభాలకు గురి చేసినా ఓటర్లు బిజెపికే ఓటు వేసేలా చైతన్యపరుస్తున్నామని తెలిపారు. ప్రచారంలో బిజెపి మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష

**కోదాడ రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

పట్టణంలోని భవానినగర్ కాలనీకి చెందిన న్యాయవాది ఎంవిఎస్ శాస్త్రి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలు, నగదును దోచుకెళ్లినట్లు ఏప్రిల్ 14న భాదితులు ఫిర్యాధు చేయడంతో స్టేషన్ హౌజ్ ఆఫీసర్ నరసింహారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి దొంగతనానికి పాల్పడిన చిలుకూరుకు చెందిన కిన్నెర మధును అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా సాక్ష్యాలను పరిశీలించిన ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శ్యామసుందర్ నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 100 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని ఎడల అదనంగా మరో రెండు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించినట్లు పట్టణ సిఐ శివశంకర్ తెలిపారు. కేసు విచారణకు సహకరించిన కోర్టు కానిస్టేబుల్ తండు సతీష్, ఎపిపి కళ్యాణి, సిఐ నర్సింహారావు, శివశంకర్‌లను డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి అభినందించారు.

# ప్రతి ఒక్కరూ సేవాదృక్పధంతో పనిచేయాలి: వీరారెడ్డి

**అన్నారం(మిర్యాలగూడరూరల్), అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ సేవాదృక్పధంతో పనిచేయాలని సర్పంచ్ అంబటి వీరారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 200మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు ప్రముఖ వ్యాపారవేత్త జెల్లా వెంకటేశ్వర్లు కుమారుడు జెల్లా కిషోర్‌కుమార్ సహకారంతో అందజేయడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో జెల్లా సైదయ్య, బాసాని వెంకటేశ్వర్లు, సింగం సత్యనారాయణ, హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలి మట్టి పెల్లి సైదులు

**నాగారం అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



వ్యవసాయ కార్మికులకు సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం నాగారం మండల కేంద్రం లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగారం మండల ప్రథమ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజానికి ఆహారం అందిస్తూ నిత్యం అష్ట కష్టాలు పడుతున్న వ్యవసాయ కార్మికుల గోడును పట్టించుకోవడం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు దేశంలో 60 శాతం ఉన్నారని, వారి సంక్షేమాన్ని పాలకులు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో 50 ఏళ్లుగా కూలీగా పనిచేసిన వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు నెలకు 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న నేటికీ వ్యవసాయ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు రాలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు విద్య, వైద్యం ,ఉపాధి కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కూలీకి కూలి బందు పథకం ప్రవేశపెట్టి లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. పేదలు 100 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో పేదలు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పాలకులకు పేదల సమస్య పట్టడం లేదన్నారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలలో చర్చించి భవిష్యత్తులో ఈ డిమాండ్ల సాధనకై ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ మహాసభకు ముందు వ్యవసాయ కార్మిక సంఘం జెండాను సంఘం సీనియర్ నాయకులు కండె బిక్షం ఆవిష్కరించారు .అనంతరం గత మూడు సంవత్సరాలుగా నాగారం మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకలాపాల సమీక్ష నివేదికను వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కడెం కుమార్ ప్రవేశపెట్టారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఒంపు నిర్మల, మండల ప్రధాన కార్యదర్శిగా కండె బిక్షం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, జిల్లా కమిటీ సభ్యులు కడెం కుమార్, మండల నాయకులు రాములు, కండే పద్మ, కందుకూరి సుజాత, తీగల సోమయ్య లక్ష్మి పాల్గొన్నారు.

# నర్సింహాను పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానకిఇ చెందిన పాత్రికేయులు ఏర్పుల నర్సింహా కుమారుడు ఏర్పుల మనీష్(3) ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్స వికటించడంతో ఇటీవల మృతి చెందాడు. తెలంగాణ వైద్య సేవలు, మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి మనీష్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం బాలుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు కోరబోయిన సైదులు, నాయకులు ఏర్పుల తిరుమలయ్య, తెల్సూరి సైదులు, ఏర్పుల దామోదర్, కాటం గణేష్, ఆవుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా వేములపల్లి మండల సర్వసభ్య సమావేశం

**వేములపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం అధికారుల గైర్హాజరుతో మొక్కుబడిగా ముగించాల్సి వస్తుందని ఎంపిపి పుట్టల సునీతకృపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓ, తహశీల్దార్, వ్యవసాయాధికారి, విద్యాధికారి, వైద్యాధికారి, విద్యుత్ఏఈ, ఎపిఓలు రాకపోవడంతో ప్రధానమైన సమస్యలు చర్చించలేకపోతున్నామని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశంలో మండలస్థాయి ప్రభుత్వ అధికారులు ఖచ్చితంగా పాల్గొనాలని పలుమార్లు హెచ్చరించినప్పటికి పెడచెవిన పెడుతున్నారని గైర్హాజరు అయిన అధికారులపై చర్యలపై తీసుకోవాలని ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరారు. ప్రధాన శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో పూర్తిస్థాయిలో మొక్కుబడిగా నిర్వహించి ముగించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ నర్సింహ, ఎంపిఓ సంగీత, ఎంపిటిసిలు నంద్యాల శ్రీరాంరెడ్డి, చలబట్ల చైతన్య, మేకల లలిత, సర్పంచులు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మజ్జిగపు పద్మ, రామచంద్రయ్య, వివిధ శాఖల అధికారులు నిర్మలాదేవి, ఆదినారాయణ, మిర్యాల సంపత్, మిరాజ్‌ఉద్దీన్, యూసుఫ్, ఫాతామాజాహెరా, పద్మ, సైదానాయక్, చిన్యానాయక్, విజయలక్ష్మి, అనోక్, మంగళ, రజిని, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్ : 48 వేలు స్వాధీనం: సిఐ రాఘవేందర్

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణం రాంనగర్‌లోని ఓ ఇంట్లో పేకాట అడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ తెలిపారు. పట్టణంలోని శంకర్ అనే వ్యక్తి ఇంట్లో పేకాట అడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు అకస్మికం గా దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో పేకాట అడుతున్న పర్శనబోయిన శంకర్, గుడిమెట్ల శ్రీనివాస్, బత్తుల వినోద్, మెరుగు రాంశేఖర్, మేడారపు అంజయ్యలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.48వేల నగదు, 5 సెల్‌ఫోనులు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

# చెరువులో గల్లంతయిన యువకుల శవాలు వెలికితీత

**తుంగతుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతైన యువకుల శవాలను ఎట్టకేలకు అధికారులు గజ ఈతగాలను రప్పించి నాటు పడవల ద్వారా మంగళవారం వెలికి తీశారు. మండల పరిధిలోని పర్సపెల్లి తండాకు చెందిన గుగులోతు వీరన్న (35) నూతనకల్లు మండలం టీక్య తండాకు చెందిన చెందిన భూక్య బిక్షం (33) సోమవారం ఉదయం చేపల వేటకు వెళ్లి కాళ్లకు నాచు చుట్టుకోవడంతో చెరువులో గల్లంతయ్యారు. ఈ మేరకు తుంగతుర్తి అరవ పెళ్లి మండలాల తాసిల్దార్లు పోలీసులు సోమవారం చెరువులో వెతికిన లాభం లేకపోవడంతో మంగళవారం గజ ఈతగాలను రప్పించి నాటు పడవల ద్వారా శవాలను బయటకు తీశారు. మృతుడు బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాలను పోస్టార్టం నిమిత్తం తుంగతుర్తి ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పంచరామాలు యాత్ర బస్సు ఏర్పాటు

**సూర్యాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచారామాల బస్సు యాత్ర కరపత్రాన్ని ఆదివారం హైటెక్ బస్టాండులో అసిస్టెంట్ డిపో మేనేజర్ వెంకటమ్మ, సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ పంచారామాల బస్సును ప్రతి ఆదివారం సూర్యాపేట నుండి బయలుదేరి అమరావతి ( అమరా రామం ), భీమవరం (సోమరామం ) పాల కొల్లు (క్షీరా రామం), ద్రాక్షారామం ( ద్రాక్షారామం ), కుమారరామం (సామర్లకోట) దర్శనం చేయించి మంగళవారం తెల్లవారుజామున బస్సు సూర్యాపేటకు చేరుకుంటుందని ఆమె చెప్పారు. శబరిమలై అయ్యప్ప భక్తులకు ఆర్టీసీ బస్సు అద్దెకు ఇస్తున్నట్లు చెప్పారు. సూర్యాపేట డిపో పరిసర ప్రాంత సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వివరాలకు డి ఆర్ కుమార్ (రవి నాయక్) చరవాణి నెంబర్ 9948303712, 8247799393 సంప్రదించాలని తెలిపారు. కరపత్రం ఆవిష్కరించిన వారిలో ఎస్ టి ఐ నిర్మల, పంచారామాల ఇన్చార్జ్ డి రవి కుమార్, హైటెక్ బస్టాండ్ కంట్రోలర్ ఎస్ఎస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు బదులు నగదు బదులు చేయాలి

**తుంగతుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**




గొర్రెల మేకల పెంపకం దారులకు,రెండో విడత గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం 23వ తేదీన నిర్వహించే మండల మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం నిర్వహించే మండల మహాసభను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పలు డిమాండ్లతో కూడిన సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి వజ్జే వినయ్ పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల నాగమల్లు, కొమ్ము లింగయ్య, వీరబోయిన రాములు, ఉప్పుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ హత్య కేసును చేదించాలి

**సూర్యాపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



నిఖిల్ హత్య కేసుని వెంటనే చేదించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు దరావత్ భాస్కర్ కుమారుడు ఇటీవల లా పూర్తి చేసిన ధరావత్ నిఖిల్ ఈనెల 9న ఫ్రెండ్స్ బర్త్ డే పార్టీలో పాల్గొన్న నిఖిల్ ఇంటికి వెళ్ల కుండా రెండు రోజుల తర్వాత చిలుకూరు మండలంలోని కాలువ లో మృతదేహంగా లభించిన విషయం తెలిసిందే. నిఖిల్ కేసు అలసత్వంపై ఆయన పలు అనుమానాలను వ్యక్తం చేశారు.ఎన్నో కేసులు చేసిన పోలీసులకు ఇది ఒక లెక్క కాదని పేర్కొన్నారు.కేసు ను తప్పు దోవ పట్టిస్తున్నారని విమర్శించారు.సిబి సిఐడి చే కేసును విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కేసు వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉన్నట్లు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇన్ని రోజులు అవుతున్న కేసు కొలిక్కి రాలేదని,గిరిజనుల పట్ల చిన్నచూపు చూస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాల రంగారెడ్డి,బంటు చొక్కయ్య గౌడ్,గట్టు శ్రీనివాస్, నామా ప్రవీణ్,వల్దాస్ దేవేందర్, సంజయ్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి: బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త** మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని సాధన సమితి సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సయ్యద్ ఫరూక్‌లు అన్నారు. మంగళవారం వారు స్థానికంగా మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలపై యువత విద్యార్థులు చైతన్యవంతులు కావాలన్నారు. బిసి బాలుర వసతి గృహ విద్యార్థులకు జిల్లా అవశ్యకతను చాటిచెప్పారు. జిల్లా కేంద్రంగా గుర్తించబడితే ఉన్నత విద్య, వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయబడుతాయని, తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శివ, మధు, నవీన్, శ్రీకాంత్, జానీ, నరేష్, జగన్, అభిరామ్, శంకర్, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరదకాల్వ మరమ్మతులు చేపట్టాలి: సిపిఎం

**మాడ్గులపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

ఎస్ఎల్‌బిసి వరదకాలువ కంపచెట్లు, మట్టిపూడికతో పూర్తిగా నిండిపోయి ఉందని ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించిన మరమ్మతులు చేపట్టి చివరి వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం వేములపల్లి, మాడ్గులపల్లి మండల కార్యదర్శులు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని తోపుచర్ల గ్రామ సమీపంలో ఎస్ఎల్‌బిసి వరద కాలువను సీపీఎం పార్టీ బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మల్లు గౌతంరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి వరదకాలువ కంపచెట్లు, పూడికతో పూర్తిగా నిండి ఉండటం వల్ల కాలువలో ప్రవహించే నీరు సాఫీగా ప్రవహించటం లేదన్నారు. దీంతో పూర్తిస్థాయిలో చివరగా ఉన్నటువంటి గ్రామాల్లోని చెరువులకు, పారుగంతకు నీరందని పరిస్థితి దాపురించిందన్నారు. ఎస్ఎల్‌బిసి వరద కాలువ అధికారులు తక్షణమే కంపచెట్లను పూర్తిగా తొలగించి కాలువలో పూడికను తీసి చివరి ఆయకట్టుకు నీరందేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రెముడాల బిక్షం, అయితగాని విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో రాజగోపాల్‌రెడ్డికి ఓటమి తప్పదు

**వేములపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఓటమి తప్పదని మిర్యాలగూడ ఎమ్మెల్యే, చౌటుప్పల్ ఇన్‌చార్జ్, స్టార్ క్యాంపెయినర్ నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 20వ వార్డు బంగారిగడ్డలో హైద్రాబాద్ నగరమేయర్ విజయలక్ష్మితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారుగుర్తుపై ఓటు వేసి భారతదేశ భవిష్యత్తు నేత, బంగారు తెలంగాణ నిర్మాత ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టులకు ఆశపడి మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని బిజెపి వద్ద తాకట్టు పెట్టాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బాబా షరీఫ్, జిహెచ్ఎంసి కార్పోరేటర్లు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి తరలివెళ్లిన ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేష్ జన్మదిన వేడుకలు

**ఆలేరు టౌన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ మాజి పట్టణ అధ్యక్షులు మోరిగాడి వెంకటేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఆలేరు మాజి సర్పంచ్ దాసి సంతోష్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి వేడుకలు నిర్వహించరు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్‌లు బేతి రాములు, జుకంటి శ్రీకాంత్, గ్రంధాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు పత్తి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నుంచే బిజెపి పతనం ప్రారంభం

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**దేవరకొండ పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి**

**దేవరకొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పతనం ప్రారంభమైందని నియోజకవర్గ ప్రజలు బిజెపికి తగిన రీతిలో బుద్ధి చెప్తారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవరకొండ పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి స్పష్టం చేశారు, మంగళవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నాంపల్లి మండలం రేవెల్లి, తుమ్మలపల్లి గ్రామాలలో ఆయన ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటేయాలని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ పరిపాలనలో అన్ని రకాల ధరలు పెంచి ప్రజలపై పెనుబారం మోపిన బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వార్థంతోనే ఉపఎన్నిక వచ్చిందని, గత ఎన్నికల్లో గెలిచినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని ప్రవీణ్ రెడ్డి విమర్శించారు, బిజెపి కుట్రలు కుతంత్రాలు ప్రజలు గమనించాలని కోరారు, ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిజెపి పాలకులు మంటలు సృష్టిస్తున్నారన్నారు, పచ్చని పల్లెల్లో మతాల పేరుతో చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీని దేశం నుంచి తరిమి కొట్టడం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు, మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కింది అన్నారు, గతంలో పాలించిన పాలకులను ఫ్లోరోసిస్ సమస్యపై సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థలు హెచ్చరించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు, టిఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు, ఆయన వెంట టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, టిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణ్ నాయక్, గణేష్, తదితరులు పాల్గొన్నారు,

# పాఠశాల విద్యార్థులపై పురుగులు పడి దద్దుర్లు పట్టించుకోని అధికారులు

**పెన్ పహాడ్ అక్టోబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యను అందించేందుకు కృషి చేస్తూ మాఊరు-మాబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటూఉంటే, అదే కాకుండా గత రెండు సంవత్సరాల క్రితం కరోన వ్యాధి విజృంభించి విద్యార్థులు విద్యకు దూరమై ప్రైవేటు పాఠశాలను వదిలి ప్రభుత్వ పాఠశాలల్లో చేరినప్పటికి వారికి ప్రభుత్వ పాఠశాలల్లో ఎదురయ్యే సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఇలాంటి సంఘటనే మండల పరిధిలోని పోట్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలో చోటుచేసుకుంది తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 60నుండి 70 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా గత కొన్ని రోజుల నుండి పాఠశాలలో శిథిలావస్థకు చేరిన బారి వృక్షాల నుండి కొమ్ము పురుగులు (చీదర పురుగులు) విద్యార్థులు మీద పడి విపరీతమైన దద్దుర్లు వచ్చి వ్యాధుల బారిన పడుతున్నారు పురుగులు పడగానే దద్దుర్లు రావడంతో ప్రతి సారి ఇంటికి వెళ్లి స్థానాలు ఆచరించి వస్తున్నారు ఇలా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే సంబంధించిన అధికారులు గాని స్థానిక పాలకులు గాని పట్టించుకోకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులైన రెహనా,జినేత్ ఖాన్, శివ, సంతోష్ కుమార్, చంద్రశేఖర్ చంద్రబోస్, మణి కంట, జరీనా, రేవంత్ లతోపాటు పురుగుల ధాటికి గురై ఇబ్బందులు పడ్డారు ప్రతి సంవత్సర ఇదే తంతు కొనసాగుతుందని అయినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోని ఈసమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సంఘటనపై ప్రధానోపాధ్యాయులు రేణుకను వివరణ కోరగా విద్యార్థులపై పురుగులు పడి దద్దుర్లు రావడం వాస్తవమేనని తాము మండల విద్యాధికారికి, స్థానిక సర్పంచ్,పాలకులకు తెలియజేశామని వారు రేపుమాపు అంటూ కాలయాపన చేస్తున్నారని తెలిపారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫి,షార్ట్ ఫిల్మ్ పోటీలు

**జిల్లా యస్.పి రెమా రాజేశ్వరి**

**నల్లగొండ అర్బన్, అక్టోబర్18, ( ప్రభాత వార్త:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పలు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులు, యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్‌కి సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహింబడుతోంది. ఈ పోటీలకు విద్యార్థులతో పాటు,యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని జిల్లా యస్.పి రెమా రాజేశ్వరి కోరారు. మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలకు సంబంధించి ఈ క్రింది అంశాల పైన ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్(3 నిమిషాల నిడివి ) ఇవ్వగలరు. రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్ కమ్యూనిటీ పోలీసింగ్ మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు ఆత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాల పైన ఈ నెల 23వ తేది లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ పెన్ డ్రైవ్ ను, 10ీ8 సైజ్ మూడు ఫోటోలను పోలీసు పి.ఆర్.వో కు అందజేయాలని కోరారు.

# టిఆర్ఎస్, బిజెపిలకు మునుగోడులో ఓట్లు అడిగే హక్కు లేదు




**దేవరకొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపిలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, మంగళవారం మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలోని దళిత కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి , బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని బాలు నాయక్ పేర్కొన్నారు, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నాయని వివరించారు, ఆయన వెంట పిసిసి సభ్యులు సిరాజ్ ఖాన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రామ్ సింగ్ నాయక్, వట్టిపల్లి గ్రామం స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, బిక్షమయ్య గౌడ్, భగత్, శంకర్ యాదవ్, మహేష్, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు,

# పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా 25న, ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 17 ప్రభాతవార్త** ఈనెల 25వ తేదీ మంగళవారం రోజు పాక్షిక సూర్యగ్రహణం కారణంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రధాన ఆలయం, ఉపాలయాలు, అనుబంధాలయాలు మూసి వేస్తున్నట్లు ఆలయ ఈవో గీత తెలిపారు. సోమవారం విలేకరులకు పత్రికా ప్రకటనను జారీచేసిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి 25వ, తేదీ మంగళవారం ఉదయం 8:50 నిమిషముల లోపు నిత్య నిత్య కైంకర్యములు, నివేదన ముగించి దేవాలయము మూసి వేయబడుతుందని తెలిపారు. మరుసటి రోజు బుధవారం 26వ, తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ స్వామివారి ఆలయం తెరిచి సంప్రోక్షణ కార్యక్రమములు ముగించి నిత్య కైంకర్యములు నివేదనలు గావించి ఉదయం 10 గంటల నుండి దైవదర్శనములు ప్రారంభించనున్నట్లు వివరించారు. 25వ తేదీ మంగళవారం ఉదయం 3:00 గంటలకు ఆలయాన్ని తెరిచి 3: 30 నిమిషాల వరకు సుప్రభాతం 3 గంటల 30 నిమిషాల నుండి 4:30 వరకు ఆరాధన బాల భోగం 4 గంటల 30 నిమిషాల నుండి 5:30 వరకు నిజాభిషేకం 5:30 నుండి 6:15 నిమిషంల వరకు సహస్రనామార్చన 6:15 నిమిషాల నుండి 8:15 నిమిషాల వరకు ఉభయ దర్శనములు ఉదయం 8:15 నిమిషముల నుండి 8:50 నిమిషంలో వరకు మధ్యాహ్నక ఆరాధన నివేదన చాత్మర ద్వారా బంధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 26వ, తేదీ బుధవారం రోజు ప్రధానాలయం, ఉపాలయాలు, అనుబంధ ఆలయాలు ఉదయం 8 గంటలకు తెరచి 8:30 వరకు సుప్రభాతం, 8:30 నుండి 10 గంటల వరకు సంప్రోక్షణ ప్రాయశ్చిత్త హోమం, నవ కలశాభిషేకం, ఆరాధన, బాల భోగం, నివేదన, చాత్మర అనంతరం ఉభయ దర్శనములు ప్రారంభం, ఉదయం 10:30 నిమిషములకు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం జరుపబడుతుందని వివరించారు. శ్రీ స్వామివారి ఆలయం అనుబంధ ఆలయాల్లో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, వాహన పూజలు, సూర్యగ్రహణం సందర్భంగా 25వ, తేదీ మంగళవారం ఉదయం 8:50 లకు ఆలయాలు మూసివేసి మరుసటి రోజు 26వ తేదీ బుధవారం 8 గంటలకు తెరిచి సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి యధావిధిగా నిత్య పూజలు జరుపబడతాయని చెప్పారు. 25వ ,తేదీన భక్తులచే జరిపించు నిత్య కళ్యాణం, శాశ్వత కళ్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవములు ఊరేగింపు సేవలు రద్దు చేయబడతాయని దాతలు గమనించాలని తెలిపారు .26వ తేదీ బుధవారం శ్రీ స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి సందర్భంగా నిర్వహించే శతఘటాభిషేకం, సహస్రనామార్చన ,శ్రీ సుదర్శన నారసింహ హోమం రద్దు చేయబడుతున్నాయని చెప్పారు .26వ, తేదీ ఉదయం 10:30కు శ్రీ స్వామివారి నిత్య కైంకర్యములు యధావిధిగా నిర్వహించబడతాయని చెప్పారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని ఈవో గీత తెలిపారు.





## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇఎస్ఐ, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలి

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ఇఎస్ఐ కార్డులు మంజూరు చేయాలని జర్నలిస్టల సంఘం రాష్ట్ర నాయకులు తడకమళ్ల నర్సింహస్వామి, దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అలకా సైదిరెడ్డిలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు జోక ్యం చేసుకొని జర్నలిస్టుల కుటుంబాలకు ఇఎస్ఐ కార్డు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇఎస్ఐ, హెల్ ్త్కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. అనేక మంది జర్నలిస్టు కుటుంబాలకు చెందిన వారు వైద్యం చేయించుకోలేక, కార్పో
రేట్ హాస్పటల్స్‌కు వెళ్లలేక అనేక ఇబ ్బందులకు గురవుతున్నారన్నారు. వారి కుటుంబాలకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం నాయకులు రాంరెడ్డి, పారేపల్లి సుధీర్, ఈగా శ్రీనివాసరావు, యుగంధర్, వీరయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నూతన పాలకవర్గం



**కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**
మండలంలోని ఇస్మాయిల్‌పల్లిలోగల ఆంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా చెరుకు సందీప్, వైస్ చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా పెంజర్ల నరేందర్‌లను కమిటీ సభ్యులుగా చిలుకూరి సైదులు, మాదా అడిమయ్య, మరెడ్డి జానకిరామ్‌రెడ్డి, చెరుకు లింగాస్వామి, యన్నమల్ల యాదయ్య, రేకల నర్సింహా,ఉమాశంకర్,మెడబోయిన ముసలయ్య, జాలా ఆంజనేయులు, పులిగిల్ల యాదగిరి బొడ్డుపల్లి నర్సింహాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గాన్ని గ్రామ సర్పంచి పులిగిల్ల అంజయ్య, డిసిసి కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్‌లు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, రేఖల బిక్షం, పులిగిల్ల సైదులు, అశోక్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, చెరుకు అశోక్, నవీన్, పెంజర్ల కృష్ణ, నాగరాజు, శేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



భారతీయ జనతా కిసాన్ మోర్చా మండలశాఖ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి రైతు బంధవుడు, రైతు పక్షపాతి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాదూరి వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈరోజు పీఎం కిసాన్ సమాన్ నిధి ద్వారా 12వ విడత రూ.16 వేల కోట్లను ప్రధాని విడుదల చేయ నున్నారు. ఇప్పటి వరకు రూ 2.16ల క్షల కోట్లు చేశారన్నారు. అలాగే జిల్లాకో పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారన్నారు. దేశంలో ఉన్న 2.7లక్షల ఎరువుల చిల్లర దుకాణాలను దశల వారీగా వన్ స్టాప్ సెంటరలుగా మార్చి వాటికి పీఎం సమృద్ధి కేంద్రాలుగా నామకరణం చేయనున్నారన్నారు. సోమవారం ఢిల్లీ జరిగే అగ్రి స్టార్టప్ సదస్సులో 600 పీఎం కిసాన్ కేంద్రాలను భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, బీజేపీ మండల అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, నాయకులు గాదగోని శ్రీనివాస్‌గౌడ్, ఒరుగంటి హరిబాబు,తండు సైదులు, కత్తుల హనుమంతు, బొడ్డుపల్లి ఆంజనేయులు, యకలచంద్రబాబు, బసవోజు వినోద్, అశోక్ రెడ్డి, రైతులు బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ సర్పంచిగా శ్రీరాములు ఎంపిక

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నఅడిశర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. అదివారం బహుజన సాహిత్య అకాడమీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ సర్పంచ్ గడ్డం శ్రీరాములు నేషనల్ అవార్డుకు ఎంపికైన పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శ్రీరాములు మాట్లాడుతూ చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశావారి పరిష్కారాని కృషి చేస్తున్నానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాని కృషి చేస్తానన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. నా ఎంపికకు సహకరించిన ఐసిడ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బుర్రి వెంకన్న, నల్ల రాధాకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌పై రఘునందన్‌రావు వ్యాఖ్యలు అర్థరహితం

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**
దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు రవీంద్రకుమార్ ముఖ్యమంత్రి అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ విధానాలు నచ్చి అందులో తాను కూడా భాగ్యసామి కావాలని పార్టీలో చేరారు. కానీ రాజగోపాల్‌రెడ్డి లెక్క కాంట్రాక్టుల కోసం అవకాశవాద రాజకీయాలకోసం,స్వార్థ ప్రయోజనాలు కోసం,స్వలాభం కోసం పార్టీ మారలేదని తెలంగాణ జాగృతి నియోజకవర్గ యూత్ కన్వీనర్ కర్ణకంటి రజినీకాంత్ ఆరోపించారు. రవీంద్రకుమార్ దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశారు ఏడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, ప్రతి మండలానికి గురుకుల పాఠశాలలు,గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చారు, మరియు నియోజకవర్గమంతా దాదాపు బీటీ రోడ్లు పభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ముందుండి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల శ్రేయస్సై పరితపిస్తున్న వ్యక్తి రవీంద్ర కుమార్ అన్నారు.కానీ రాజగోపాల్‌రెడ్డి శాసనసభకు ఎన్నికైన తర్వాత ఎన్నికల సందర్భంగా ఎన్నోహామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా దాదాపు నాలుగు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు చెయ్యకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా ఎన్నికల ముందు ప్రత్యక్షమైన వ్యక్తి నియోజకవర్గంలో ఓట్లేసిన ప్రజలను విస్మరిస్తూ, తన స్వలాభాల కోసం మునుగోడు ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టిన వ్యక్తి రాజగోపాల్ రెడ్డి. రవీంద్ర కుమార్ గారికి రాజగోపాల్ రెడ్డి గారికి ఎక్కడ కూడా పొంతనలేదు. ఒక సర్పంచ్ స్థాయి వ్యక్తి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగి ఈరోజు నియోజకవర్గ ప్రజా సమస్యల తీసుకొని పరిష్కరిస్తున్నారు ప్రజా సంక్షేమ తన ధ్యేయంగా భావించే వ్యక్తి దేవరకొండ నియోజకవర్గం ప్రజలందరూ మెచ్చిన నాయకులు రవీంద్ర కుమార్ అన్నారు. డబ్బు సంచులతో మద్యం సీసాలతో గెలవాలనుకునే రాజగోపాల్ రెడ్డికి రవీంద్రకుమార్‌ను విమర్శించటం రఘునందన్ అవివేకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 18 వేల కోట్ల కాంట్రాక్టుల అమ్ముడుబోయన రాజగోపాల్ రెడ్డి ఆ డబ్బులతో నియోజకవర్గంలో దాదాపు ఈ రోజు వందల కోట్లు ఖర్చుపెట్టి గెలవాలని ప్రయత్నిస్తున్నాడు మరి ఇదే రాజ గోపాల్ రెడ్డి వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉంటే నియోజకవర్గం అభివృద్ధి కాకపోవున అనేది ఆత్మవిమర్శన చేసుకోవాలని ఈసందర్భంగా అన్నారు. ఏనాడు ప్రజాసమస్యలపై అసెంబ్లీలో మాట్లాడని రాజగోపాల్ రెడ్డి తన కాంట్రాక్టు ల బిల్లుల కోసం మాత్రమే అసెంబ్లీలో మాట్లాడాడు.కానీ రవీంద్రకుమార్ గారు అధికారపక్షంలో ఉండి కూడా తన నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ఎప్పుడూ సమయం వచ్చిన ప్రబుతాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అంజి,సతీష్,రాజు,ఉపేందర్ పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన ఎంపిడిఓ

**కట్టంగూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాలను మంగళవారం కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో అమలవుతున్న మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యమైనది అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ప్రియాంకగణేష్, ఎస్ఎంసి చైర్మన్ నీలం సాయిలు, ప్రధానోపాధ్యాయులు కొండ శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు జూలకంటి జ్యోతి, గుండగోని వసంత పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయాన్ని సందర్శించి ఎంపి కోమటిరెడ్డి

**నకిరేకల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



నకిరేకల్ నియోజకవర్గకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి గుడిని మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, అయ్యప్పస్వామి గుడి చైర్మన్ నూకుల రఘునందన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నకిరేకల్ మండల అధ్యక్షుడు ముద్దం విజయ్ , భూతుకూరి వెంకట్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## అంజనేయస్వామి మాలదీక్ష ఫోస్టర్ ఆవిష్కరణ

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో హనుమశక్తి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాయప్రోలు మురళీ కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం మద్దిమడుగు పబ్బతి అంజనేయ స్వామి మాలధారణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మురళీ గురుస్వామి మాట్లాడుతూ మాలాధారణ కార్యక్రమంలో ఈ నెల 27 నుంచి 30 వరకు ఉంటుంద న్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాలు, కర్ణాటక రాష్ట్రంలోని 4 జిల్లాలు, ఆంధ్రప్రదేశ్లోని 10 జిల్లాల్లో హనుమనశ్శక్తి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఫోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రాంబాబునాయక్, దేవాలయ ప్రధాన కార్యదర్శి బోడిగే బాలరాజుగౌడు, బుడిద వెంకటయ్య, నర్యా గురుస్వామి, పరమేష్, నాగరాజు, క్రిష్టారెడ్డి, రమేష్, రవినాయక్, లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

**– బిజెపి రా ్ష్ట అధ్యక్షులు బండి సంజయ్‌కు ఘన స్వాగతం**

**చింతపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, నిరంకుశ కుటుంబ పాలనకు మునుగోడు ప్రజలు చరమగీతం పాడాలని భారతీయజనతాపార్టీ రాష్ట్ర అధ్య క్షుడు బండి సంజయ్ అన్నారు. మంగళవారం మాల్‌నుండి మర్రిగూడలోని ప్రచారానికి వెళుతూ తిరగండ్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద కార్యకర్తలు పెద్ద ఎత్తున వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు వారి సమక్షంలో యువకులు వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా తిరగండ్లపల్లి రోడ్డుపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తూ ఫామ్‌హౌస్‌కు పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మునుగోడు ప్రాంతానికి రప్పి ంచిన ఘనత కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరి ఎన్నికలకోసం ముఖ్యమంత్రిని మునుగోడుకు రప్పించిన మొనగాడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఏనాడు సమస్యలు తలెత్తినా పట్టించుకోని ముఖ్యమంత్రి ఒక ఎమ్మెల్యే రాజీనామాతో మునుగోడు ప్రాంతానికి 83 మంది ఎమ్మెల్యేలు వచ్చి రాజగోపాల్‌రెడ్డిని ఓడించేందుకు గ్రామాలలో తిష్ట వేశారని వారు ఆరోపించారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో దుర్వినియోగ పరిచి సొమ్ము చేసుకున్నారని త్వరలో ముఖ ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్, అవినీతికి పాల్పడిన వారంతో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. హుజూరాబాద్‌లోప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో అదేవిధంగా మునుగోడులో కూడా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రజా పాలన కొనసాగించాల్సిన వ్యక్తి ఫాంహౌస్, ప్రగతిభవన్ పరిమితమై పాలన కొనసాగుతుందనా న్నరు.

## వెలిమినేడు మాజీ సర్పంచ్‌పై కేసు నమోదు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
మహిళపై గత కొంత కాలంగా వేధింపులకు పాల్పడుతూ, అసభ్యకరంగా దుర్భాషలాడుతూ చేయి చేసుకున్నాడనే బాధితురాలి ఫిర్యాదు మేరకు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ మాజీ సర్పంచ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఇమ్మడి శంకరమ్మ అనే మహిళకు ఆగ్రామంలో ఉన్న ప్లాటు విషయంలో గ్రామ మాజీ సర్పంచ్ అరూరి వీరయ్య నుండి డబ్బులు రావాల్సిన విషయంపై ఈ నెల 15న ఇంటికి వెళ్లి అడగగా ఆమెతో అసభ్యంగా ప్రవర్తించి, దుర్భాషలాడుతూ చేయి చేసుకున్నారు. ఈ విషయాన్ని బయటకు చెబితే చంపుతానని బెదిరించడంతో బాధిత మహిళ పోలీసులను ఆశ్రయించింది. దీంతో బాధిత మహిళా ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరూరి వీరయ్యపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్. ధర్మా తెలిపారు. కేసు దర్యాప్తు విషయమై తాము పోలీస్ స్టేషన్ కు వెళ్లగా మూడు రోజులుగా కేసు నమోదు చేయకుండా సీఐ తమపై అసభ్యంగా మాట్లాడారని, దుర్భాషలాడారని బాధిత మహిళ, ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. నిందితుడిపై చర్యలు తీసుకోకుంటే ఉన్నత అధికారులను ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలంటూ ఎంపీడీవో ఎదుట ధర్నా నిరసన

**రాజాపేట ,అక్టోబర్ 18 ప్రభాతవార్త** ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ పిలుపుమేరకు రాజాపేట ఎంపీడీవో ఆఫీస్ ను మంగళవారం ముట్టడించేందుకు వచ్చిన వివిధ రకాల వితంతు అంగవైకల్యం ఆసరా పెన్షన్కు అర్హులైన వారు అందరూ పట్టించుకునే అధికారులు లేక నిరాశ చెందారు .రాజాపేట ఎంపీడీవో కార్యాలయం మెట్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకోకూడదని ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకూడదని ఎలాంటి అభ్యర్థనలు స్వీకరించడానికి అవకాశం లేదని తెలియజేశారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు ఇలాంటి సర్వసభ్య సమావేశాలు ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు...? సమస్యలపై చర్చించకుండా వాటి పరిష్కారాలు వెతక్కుండా ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయడం ఎందుకని అధికారులను వారు ప్రశ్నించారు.? ప్రజా సమస్యలపై చర్చించాల్సిన మండల పరిషత్ కార్యాలయం నామమాత్రపు మీటింగ్ పెడుతూ ఏదో ఒక విషయం సాకు చూపుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా అధికారులు పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నో సమస్యలతో రాజాపేట మండల ప్రజలు అస్తవ్యస్తమవుతుంటే పట్టించుకోవాల్సిన అధికారులు అనవసరమైన సాకులు చెబుతూ మరికొందరు అధికారులు మీటింగ్స్ హాజరవకుండా తప్పించుకుంటున్నారని గతంలో ఇలాగే సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేసి సాకులు చెబుతూ సమావేశంలో సమస్యలపై చర్చలు జరుపలేదని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు త్వరలోనే ఎంపిపి గారి అనుమతితో మళ్లీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారం మార్గాలు చూపాలని ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డినీ కోరారు ఈ కార్యక్రమంలో రేణికుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు బల్లా యాదేశ్, కోరే కృష్ణ, బొద్దుల స్వామి, రంగా లక్ష్మణ్ గౌడ్, కమలాకర్ రెడ్డి, లాలయ్య ,వడ్లకొండ వజ్రమ్మ ,దారమైన వ్ బాధితులు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల కోడ్ తో నామమాత్రంగా జనరల్ బాడీ సమావేశం

**రాజాపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త** రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం సమావేశం జరిగింది. ఎంపీపీ గోపగాని బాలమణి గౌడ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి. శాఖల అధికారులు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మొదటగా ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. ఇది నామమాత్రపు సర్వసభ్య సమావేశం అని తెలుపుతూ ప్రస్తుతం మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా ఎలక్షన్ కోడ్ ఉందని తెలియజేస్తూ విధిగా హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు అందరూ హాజరైనట్టుగా సంతకం పెట్టి సమావేశాన్ని ముగిసినట్టు తెలిపారు. అందుకు కొందరు ఎంపీటీసీలు సభను ఉద్దేశించి ఎలక్షన్ ఎలక్షన్ కోడ్ సందర్భంగా సమావేశ నిర్వహించకపోతే తదుపరి అయినా నిర్వహించాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు.దానికి సమాధానంగా తదుపరి వచ్చే నెలలో మండల సమస్యలపై మరోసారి. జరిగేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 18 ప్రభాతవార్త**
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మండల విద్యాధికారి భూక్య సైదానాయక్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర ్భంగా వారు పాఠశాల తరగతి గదులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అంతేగాకుండా పేద విద్యార్థులకు యూనిఫాం, మధ ్యాహ్న భోజనపథకం లాంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసి వారికి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద ్యార్థుల విద ్యాభివృద్ధికి వారి వంతు కృషి చేయాలని, అంతేగాకుండా విద్యార్థుల లక్ష్యసాధనకు తోడ్పడాలని సూచించారు. అనంతరం విద ్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మధ ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ, తాతరాజు శ్రీనివాస్, లోకసాని శ్రీనివాసరెడ్డి, మాతంగి ప్రభాకర్‌రావు, యరబోయిన ఉపేందర్, అన్వేష్, వెంకటేశ్వర్లు, జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపిలకు తగిన గుణపాఠం చెప్పండి

- **తిరగండ్లపల్లిలో కూసుకుంట్లతో కలిసి ముమ్మర ప్రచారం**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్న**

**చింతపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త** మునుగోడులో జరగబోయే ఉప ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెపా ్లని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం మర్రిగూడ మండల పరిధిలోని తిరగండ్లపల్లి గ్రామంలో మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ముమ్మర ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి కెసిఆర్ చేపట్టే పలు అభివృ ద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందుకు వెళుతుం దని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. మునుగోడు ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు సూచించారు. గతంలో మును గోడు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.18 వేల కోట్ల కాంట్రాక్ట్‌ల కోసం బిజెపికి అమ్ముడు పోయి ఎన్నికల కోసం మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని, గెలిపించిన వ్యక్తులకు, ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయలేని వ్యక్తులను ఈ ప్రాంతం నుండి తరిమి వేయాలని వారు ప్రజలకు సూచించారు. మద్యం, డబ్బుతో ప్రలోభపెట్టిన వ్యక్తులను దరి చేరనీయవద్దని వారు సూచించారు. ప్రజా సంక్షేమం కోరే ఈ ప్రా ంత అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తులకే ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా తిరగండ్లపల్లిలో పెద్ద ఎ త్తున మహిళలు బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికి గ్రామంలోని పురవీధుల్లో తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ్య అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోత్కు ప ల్లి నర్సింహ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, జడ్‌పిటిసి పాశం సురేందర్‌రెడ్డి, సర్పంచ్ అయితపాక జంగయ్య, ఉపసర్పంచ్ శ్రీను, సిపిఐ నాయకులు భిక్షంరెడ్డి, యాదగిరిరెడ్డి, గ్రామశాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు పరమేష్, శ్రీను, వెంకటయ్య, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలకు రూ.600 కోట్లు కేటాయించడం అభినందనీయం



**చింతపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకందారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.600 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని మునుగోడు నియోజకవర్గ కురుమ యాదవ సంఘం నాయకులు అయిలయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మాల్ వెంకటేశ్వరనగర్‌లో వారు మాట్లాడుతూ ఇటీవల వైద ్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సోమవారం వైద ్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును హైద్రాబాద్‌లో వారి ఛాంబర్‌లో కలిసి గొర్రెల కాపరుల కోసం కేటాయించిన నిధులు మంజూరు చేయడం పట్ల వారిని మర్యాదగా పూర్వకంగా కలిసి కృతజ్ఞ ్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మునుగోడులో యాదవులంతా ఒకటై టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని వారుపేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్ ్యయంగా తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేకూరుస్తున్నాడని పేర్కొనా న్రు. యాదవులంతా ఒకటై ముఖ్యమంత్రి కెసిఆర్ నిలబెట్టిన మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

## పాఠశాలకు బోధనోపకరణాలు అందజేత

**చింతలపాలెం అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జడ్‌పి నిధుల నుండి మంజూరైన రూ.2 లక్షల విలువ గల బోధనోపకరణాలను పాఠశాల ప్రధానో పాధ ్యయురాలుకు గ్రామ సర్పంచ్ షేక్ అయేషా ఆధ్వర్యంలో నక ్కగూడెం ఎంపిటిసి చింతారెడ్డి సైదిరెడ్డి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనలో, గదుల నిర్మాణం, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పరిపూర్ణచారి, ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, శ్రీదేవి, ఉపాధ ్యయులు చంద్రకళ, శ్రీవారెడ్డి, నరేందర్, ఏడుకొండలు, రామకృష్ణ, రవి, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.